క్లుప్తంగా

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం

వాల్మీకిపురం: మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి చింతపర్తి మహేష్ అన్నారు. శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ధర్మ రక్షణే బజరంగ్ దళ్ ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామమోహన్, సత్యనారాయణ, చంద్రన్న, వెంకట్రమణ, సుధాకర్, వాణి, లక్ష్మీదేవమ్మ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో మస్తిష్కపక్షపాతం నయం

మదనపల్లె సిటీ: ఫిజియోథెరపీతో మస్తిష్కపక్షపాతం నయమవుతుందని వెలుగు పాఠశాల కన్వీనర్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం పాఠశాలలో సెరిబ్రాల్ పల్సీడే కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇది సెరిబ్రాల్ పల్స్ అనేది మెదడుకు, వెన్నుముకకు సంబంధించిదని, ఈ వ్యాధి కలిగిన పిల్లలు నిరుత్సాహపడకూడదన్నారు. అందరి పిల్లలతో సమానంగా కలిసి ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది స్వీటీ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరించాలని సీపీఐ ధర్నా

బి.కొత్తకోట: బి.కొత్తకోట నగర పంచాయతీ ఓటర్ల జాబితాను వెంటనే సవరించాలని కోరుతూ సీపీఐ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వార్డుల వారీగా సిద్ధం చేసిన ఓటర్ల జాబితాలో ఒక వార్డు ఓటర్లను సంబంధం లేని వార్డులో ఓటర్లుగా చేశారని, ఒక ఇంటిలోని ఓటర్లలో ఒక్కొక్కరు ఒక వార్డులో ఓటరుగా ఉన్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి వివరించారు. భార్య ఒక వార్డులో, భర్త ఒక వార్డులో ఓటర్లుగా మార్చేశారని దీనిపై జాబితాను సవరించి ఏ వార్డు ఓటర్లను ఆ వార్డు పరిధిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ మన్సూర్‌అలీకి వినతిపత్రం అందజేశారు.

బురుజుమాదిగపల్లె పాఠశాల తనిఖీ

నిమ్మనపల్లె : మండలంలోని బురుజుమాదిగపల్లె ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డీఈఓ శ్రీరామ్‌పురుషోత్తం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేయడంతో పాటుగా మధ్యాహ్నభోజనం నాణ్యతను పరిశీలించారు. స్థానిక ఉపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణలపై విద్యార్థులను, తల్లిదండ్రులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బురుజుమాదిగపల్లె ఏకోపాధ్యాయ పాఠశాలగా నడుస్తోందని, ఉపాధ్యాయుడు సక్రమంగా పాఠశాలకు హాజరవుతున్నారని, ఆయన పనితీరుపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

ఆలయాలు, మసీదులకు ఎంపీ ఆర్థిక సాయం

వాల్మీకిపురం: మండలంలోని ఆలయాలు, మసీదుల అభివృద్ధికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సొంత నిధులను వితరణగా అందజేశారు. వారం క్రితం ఆయన వాల్మీకిపురం పట్టణంలో పర్యటించిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రకటించిన ఆర్థిక సాయాన్ని శుక్రవారం కలికిరిలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆలయాలు, మసీదుల కమిటీల సభ్యులకు అందజేశారు. ఇందులో భాగంగా వాల్మీకిపురం కోనేటివీధిలోని మసీదు నిర్మాణానికి రూ. రెండు లక్షలు, గాంధీపేటలోని శ్రీరామాలయానికి రూ. లక్ష, ఇందిరమ్మ కాలనీలో శ్రీరాముల వారి ఆలయం, విఠలంలోని శ్రీకృష్ణుడి ఆలయాలకు రూ.50 వేలు చొప్పున, పునుగుపల్లిలోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయానికి రూ.25 వేలు నిధులను అందజేశారు. అలాగే పట్టణంలోని నాయక్‌వీధికి చెందిన వీఎం బావాజాన్ ఇద్దరు పిల్లలు వ్యాధులతో బాధపడుతుండడంతో రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ వ్యక్తిగత సహాయకులు కృష్ణమరాజు, దస్తగిరి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, నాయకులు రవి, రఘు, వెంకటరమణ, సునీల్, రెడ్డెప్ప, చాంద్‌బాషా, అష్రఫ్, మునిభాస్కర్, చంద్ర, అక్బర్ అలీ, హుస్సేన్, వెంకటముని, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

నిమ్మనపల్లె : ఎన్‌సీసీ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సీటీఆర్35 బెటాలియన్ సీఓ అజయ్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఇటీవల మంజూరైన ఎన్‌సీసీ శిక్షణను హెచ్‌ఎం అంజాద్‌అలీఖాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిమ్మనపల్లె హైస్కూల్‌కు మొదటిసారిగా ఎన్‌సీసీ శిక్షణ కేంద్రం మంజూరు చేయడం జరిగిందన్నారు. సీటీఓ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు తర్ఫీదు పొందాలన్నారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు శారీరక ధారుడ్యం పెంపొందించుకోవడంతో పాటు ఉన్నత చదువులు, ఉద్యోగాల ఎంపికలో ఎన్‌సీసీ సర్టిఫికెట్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

ప్రజలందరికీ 'ఆరోగ్య సురక్ష'

మదనపల్లె : రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య రక్షణే లక్ష్యంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని డీపీఓ మిద్దింటి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండామర్రిపల్లె-2(తట్టివారిపల్లె) పంచాయతీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సర్పంచ్ సిద్దలదీపా, వేమారెడ్డి, ఎంపీడీఓ భానుప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. శిబిరంలోని ప్రత్యేక కౌంటర్లు, ఐసీడీయస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యసమస్యలకు స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయమన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 15 నుంచి గ్రామ వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యరక్షణపై అవగాహన కల్పించారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో 162 రకాల మందులతో పాటు 18 రకాల శస్త్రచికిత్స వస్తువులు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఆరోగ్యసమస్యలు ఉన్న వారిని వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి ఈసీజీ లాంటి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, సీడీపీఓ సుజాత, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చందన, పీఎస్.రవీంద్రనాయక్, డాక్టర్లు ఫర్హాన్‌ఖాన్, యూన్సీలక్ష్మి, నేత్ర, వైద్యనిపుణులు డాక్టర్.వినయ్(ఆర్థో), డాక్టర్.జరీనా(డీజీఓ) పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి తోడుగా..

రామసముద్రం: మండలంలోని మినికి పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మినికి , రాగిమాకులపల్లె సర్పంచ్‌లు జమునమ్మ, భాగ్యలక్ష్మి, ఎంపీపీ కుసుమకుమారి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీటీసీ పార్వతమ్మలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తపనతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. సురక్షలో 592 మంది చికిత్సలు పొందారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణస్వామి, వైద్యాధికారి లీలా, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : పేదప్రజలకు ఆరోగ్య రక్ష కల్పించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీడీఓ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని అగ్రహారంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నమోదుచేసుకున్న ప్రజలకు వైద్యపరీక్షలు చేసి మెరుగైన వైద్యచికిత్సలు అవసరమైన వారిని ఉన్నత ఆస్పత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో 365మందికి ఆరోగ్యసమస్యలపై చికిత్సలు అందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఉషారాణి, డాక్టర్.దీక్షితారాణి తదితరులు పాల్గొన్నారు.





మదనపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్డును అందిస్తున్న డీపీఓ ధనలక్ష్మి, కురబలకోట: ముదివేడు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

వాల్మీకిపురం: పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆర్‌బికే చైర్మన్ నీళ్లభాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాల్మీకిపురం సచివాలయం2 ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఈ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, సర్పంచ్ గంగులమ్మ, ఈవో ఉదయ్‌కుమార్, డాక్టర్లు కీర్తి, మానస, విజయలక్ష్మి, భారతి, నాయకులు చింతల ఆనంద రెడ్డి, కేశవ రెడ్డి, శ్రీధర్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

406 మందికి వైద్య సేవలు

కేవీపల్లె : మండలంలోని వగళ్లలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 406 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ రేష్మ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 406 మందికి వైద్యసేవలు, 110 మందికి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఆరు మందిని పై స్థాయి వైద్యం కోసం రెఫర్ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ప్రత్యేకాధికారి విశ్వనాథ, డాక్టర్లు రెడ్డి చైతన్య, మహమ్మద్ వసీం, హరి, సీడీపీవో రాజమ్మ, సర్పంచ్ రెడ్డికాంతమ్మ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, ఉప సర్పంచ్ నౌజియాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులుగా చూడడమే లక్ష్యం

పీలేరు : ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ డాక్టర్ మురళీ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గూడరేవుపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375 మందికి వైద్య సేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు దండు జగన్‌మోహన్‌రెడ్డి, నీలిమ, డాక్టర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే జగన్ లక్ష్యం

కురబలకోట: ప్రజారోగ్యమే సీఎం జగన్ లక్ష్యమని, అందరూ బాగుండాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ముదివేడు, కడప క్రాస్ గ్రామాలకు సంబంధించి ముదివేడు సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. వైద్య సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్క్రీనింగ్, వైద్య పరీక్షలు తదితర వాటిని పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పైసా ఖర్చులేకుండా స్పెషలిస్టులైన వైద్యులచే వైద్య సేవలు, చికిత్స, మందులు ఇస్తున్నారన్నారు. కార్యక్రమలో బైసాని చంద్రశేఖర్ రెడ్డి, బి. దస్తగిరి, ఎం. ఫిరోజ్‌ఖాన్, ఎం. అంజాద్‌ఖాన్, డీఆర్.ఉమాపతి రెడ్డి, క్రాస్ నారాయణరెడ్డి, శ్రీనివాసులు, సుభాషిణీ, నౌషాద్, ఈశ్వర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, వైద్యాధికారులు కె.శ్రీధర్, క్రిస్టల్, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, కార్యదర్శి రామప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వైద్య సేవలు

పెద్దమండ్యం: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లకు వచ్చే ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని కలిచెర్ల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి టోకన్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. క్యాంప్‌లో చికిత్సతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారంపై తంబళ్లపల్లె ఐసీడీఎస్ సీడీపీవో నాగవేణి గర్భిణులకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో 2 రామక్రిష్ణ, డాక్టర్‌లు ఇమ్మాన్యుల్, హరివర్మ, నజ్మ, ప్రవీణ్, సిహెచ్‌వో క్రిష్ణయ్య, ఈవోపీఆర్‌డి జనార్దన్, గ్రామ సర్పంచ్ జింకా విశ్వనాథ, మండల జెఎస్‌వీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

పెద్దతిప్పసముద్రం: గ్రామీణ ప్రాంత ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడుతుంటారని దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని వైస్ ఎంపీపీ పప్పు క్రిష్ణవేణమ్మ, సర్పంచ్ సారకుండ్ల శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని రాపూరివాండ్లపల్లి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించగా రోగులు అధిక సంఖ్యలో తరలి రాగా వైద్యులు డాక్టర్ యస్దాని, శంకర్‌తో పాటు సిబ్బంది వివిధ పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు అందజేసి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరు ధాన్యాల ప్రదర్శనలో భాగంగా ఆహార నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యమ్మ, సూపర్‌వైజర్ నాగరత్నమ్మ, హిజాత్‌ప్యారి, జయరాణి, స్థానిక నాయకులు పప్పు రాజారెడ్డి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమండ్యం: కలిచెర్లలో వైద్యం కోసం పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు

ఆరోగ్యమే మహాభాగ్యం

తంబళ్లపల్లె: గ్రామీణ ప్రజల ఆరోగ్యమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎంపీపీ అనసూయమ్మ తెలిపారు. శుక్రవారం కుక్కరాజుపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజల హాజరయ్యారు. వైద్యులు అనుపమ, మునికుమార్‌లు పలు రకాల పరీక్షలతో వైద్య చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. క్లిష్టమైన జబ్బులు గుర్తించిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు పెద్దాసుపత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచు రామ్‌రాజ్, సింగిల్‌విండో చైర్మన్ మాధవరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, నాయకులు నారాయణ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలపాలిట వరం

కలకడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరంగా మారిందని ఎంపీపీ శ్రీదేవి, మండల ఆర్‌బికె చైర్మన్ చింతకుంట హరినాథరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితురాలు సరళ అన్నారు. శుక్రవారం మండలంలోని కోన ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ మల్లికార్జున, జవహార్, మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంగల్‌రాయుడు, పంచాయతీ కార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.









రామసముద్రం: మాట్లాడుతున్న ఎంపీపీ కుసుమకుమారి, కేవీపల్లె: వగళ్లలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం, పీలేరు: గూడరేవుపల్లెలో వైద్యపరీక్షల కోసం ఇలా..,తంబళ్లపల్లె: వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

మానవ అక్రమ రవాణా అరికట్టాలి

మదనపల్లె : మానవ అక్రమరవాణా ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద సవాలుగా మారిందని, దానిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం కళాశాలలో గ్రామజ్యోతి సుభద్ర, పియర్స్ పసల ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ.. అక్రమరవాణా నిరోధించేందుకు విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు, రక్షణకు ప్రాధాన్యం ఇస్తోందని, ఏపీ పోలీస్ ఆధ్వర్యంలో ఏపీపీఎస్ యాప్‌ను రూపొందించారన్నారు. ప్రతి మహిళ తమ స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. గ్రామజ్యోతి సుభద్ర మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు, నిరక్షరాస్యత కూడా అక్రమరవాణాకు కారణమని అభిప్రాయపడ్డారు. చదువు మాత్రమే జీవనసాఫల్యమని తెలుసుకోవాలన్నారు. బాల్యవివాహాలు నేరమని, అలాంటి వివాహాలను అడ్డుకోవాలని, సమాజ భద్రతకు మనవంతు బాధ్యతను నిర్వహించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సేగురెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ 1098, చైల్డ్ హెల్ప్‌లైన్, 181 మహిళా హెల్ప్‌లైన్, సైబర్‌క్రైమ్.జీఓవీ.ఇన్, పెన్సిల్.జీఓవీ.ఇన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళదాం

పీలేరు : ప్రభుత్వం గడిచిన నాలగన్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళదామని ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వీఎస్ఆర్ కల్యాణమండపంలో ఈ నెల 11 నుంచి నిర్వహించనున్న 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వైఎస్సార్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వం దోచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. ప్రజలను ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ పార్టీకే ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు షేక్ షఫీ, ఎస్.వి. చలపతి, హుమయూన్, ఆనంద్, పెద్దోడు, నాగరాజమ్మ, నరసింహారెడ్డి,సఫూరా, రాజ్యలక్ష్మీ, అరుణ, లోకనాథరెడ్డి, ఉదయ్, కాలనీచిన్న, మధుసూదన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి

ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం

గుర్రంకొండ: నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు తెలియజేయాలని జెడ్పీటీసీ సభ్రీన్‌ముక్తియార్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుంచి వచ్చే నెల 11 వరకు 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి' అన్న కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో చంద్రబాబు హయంలో ఇచ్చిన ప్రభుత్వ పథకాలు, ప్రస్తుతం జగనన్న పాలనలో అందిస్తున్న ప్రభుత్వ పథకాలను పోల్చుతూ ప్రజలకు వివరించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం సాధించిన విజయాల్ని ప్రతి గడపకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామాల్లో రాత్రి వేళల్లో అక్కడే నిద్రించి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. సమావేశంలో మండల ఆర్బీకే చైర్మన్ సుదీర్‌రెడ్డి, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, సింగిల్‌విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, వైస్‌ఎంపీపీ కరుణాకర్, మాజీ ఎంపీపీ జమీర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎల్వీ రమణ, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ రౌనఖ్‌బాషా, నరసింహారెడ్డి, ఎంపీటీసీ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సదస్సులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్రీన్ ముక్తియార్

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

తంబళ్లపల్లె: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తకోట మండలం బీరంగి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీలలో తంబళ్లపల్లెలోని గిరిజన బాలుర రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి ఆటల, పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ దేశ్‌ముఖ్ తెలిపారు. అండర్-17 విభాగంలో ఖోఖోలో రెడ్డెప్ప నాయక్, జగపతినాయక్, అండర్-14 విభాగంలో చరణ్ నాయక్ , త్రోబాల్ అండర్-17లో రెడ్డెప్పనాయక్, అండర్-14లో నిరంజన్‌నాయక్, ప్రవీణ్ నాయకులు పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వారిని ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, ప్రిన్సిపల్ కన్నయ్య, టీచర్లు అభినందించారు.

జగనన్న శాశ్వత భూ హక్కును సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సర్పంచ్ టి.సురేంద్రనాథరెడ్డి

కలికిరి: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ టి.సురేంద్రనాథ రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిపల్లిలో శనివారం జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి వివరాలను నమోదు చేసుకుంటే ప్రభుత్వం ఉచితంగా ఇంటి యాజమాన్య పత్రాలు అందచేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం లబ్దిదారుల వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దారు లావణ్య, ఈఓపీఆర్డీ పరశురాం, పంచాయతీ కార్యదర్శులు తిమ్మారెడ్డి, రమేష్, విఆర్ఒ నరేష్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ కలికిరి-2 సచివాలయం పరిధిలోని ఇందిరమ్మకాలనీలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఇంటికి జరిగిన లబ్ధి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందజేశారు. అలాగే ప్రజా సమస్యలపై విచారించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని, ఏ పథకంలో లబ్ధి పొందాలన్నా వలంటీరు ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏలాంటి దళారీ వ్యవస్థకు తావులేకుండా పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు అనేక కొత్త పథకాలు ప్రజలకోసం తీసుకురావడం జరిగిందన్నారు. ఇటువంటి ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి 2024 ఎన్నికలలో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మకాలనిలో తాగునీటి కుళాయిలు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి బోరు ఏర్పాటు, వీధిలైట్లు, వైఎస్సార్ రైతు భరోసా, రెవెన్యూ సమస్యలు, ఆరోగ్యశ్రీ వర్తింపు, ఉపాధి హామీ జాబ్ కార్డులు తదితర సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆఘామొహిద్దీన్, మండల కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, సీకాం సురేంద్రనాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు భోగేష్, ఎంఐ హనీఫ్, డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలికిరి ఇందిరమ్మకాలనీలో ప్రభుత్వ సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

వన్యప్రాణులను సంరక్షిద్దాం

పీలేరు రూరల్ : వన్య ప్రాణులను సంరక్షించి జీవ వైవిధ్యాన్ని కాపాడుదామని పీలేరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వేణు అన్నారు. శుక్రవారం మండలంలోని ముడుపులవేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతువులు ఒక జీవి మరొక జీవిపై ఆధారపడుతూ మానవ మనుగడకు దోహదపడుతున్నాయని తెలిపారు. అడవులు, జంతువులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి. సావిత్రి, ఉపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వన్య ప్రాణులు ప్రకృతి నేస్తాలు

కురబలకోట: వన్య ప్రాణులు ప్రకృతి నేస్తాలని ఎఫ్ఎస్ఓ మోహన్ మురళి అన్నారు. శుక్రవారం కురబలకోట కేజీబీవీ పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనుషులు, ఇతర జీవరాశుల కలయికే ప్రకృతి అన్నారు. వన్య ప్రాణులు ప్రకృతికి వరమన్నారు. ఇవి పర్యావరణ సమతుల్యత, జీవ వైవిధ్య సంరక్షణలో కీలక భూమిక పోషిస్తాయన్నారు. అంతరించిపోతున్న వన్య ప్రాణులను కాపాడుకోవాలన్నారు. ఫారెస్టు ఉద్యోగులు సుధాకర్, రామమోహన్, చంద్ర, గోపాల్, హనుమంతురాయ్, రాజారెడ్డి పాల్గొన్నారు.

బీటీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో ఉచిత కంటి పరీక్షలు

మదనపల్లె : పట్టణంలోని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం డాక్టర్ అగర్వాల్స్ దృష్టి నయనధామ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్.జి.ఆనందరెడ్డి ప్రారంభించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో సుమారు 138 మంది విద్యార్థులు, అధ్యాపకులకు కంటిపరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నవారికి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్ కింద శస్త్రచికిత్స నిర్వహిస్తామని, కంటి రెటీనా వైద్యం చేసేందుకు ప్రత్యేక సౌకర్యం ఉన్నట్లు మేనేజర్ జగదీష్‌బాబు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్.జి.శ్రీదేవి, డాక్టర్.సి.ఎస్.శైలజ, డాక్టర్.జి.చిన్నారెడ్డి, డాక్టర్.డి.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సైన్సు మేళాకు కన్నెమడుగు విద్యార్థి

తంబళ్లపల్లె: ఢిల్లీలో ఈ నెల 9వ తేది నుండి మూడు రోజుల పాటు జరిగే 10వ జాతీయ సైన్సు మేళాలో కన్నెమడుగు విద్యార్థి పాల్గొంటున్నట్లు శుక్రవారం హెచ్‌ఎం మదన్‌మోహన్ తెలిపారు. పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతి విద్యార్థి మహ్మద్ సిరాజ్ , గైడు టీచర్లు శాస్త్రి, రమణమ్మల సూచనల మేరకు మ్యాన్‌హోల్ క్లీనింగ్ డివైజ్ పరికరాన్ని రూపొందించాడు. జిల్లా , రాష్ట్రస్థాయిలలో జరిగిన సైన్సు మేళాలలో ఆ విద్యార్థి ప్రయోగాత్మకంగా ప్రాజెక్టును డెమో ఇచ్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు.